www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
28.03.2024
సంపుటి:2 సంచిక: 167

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## కేజ్రీవాల్‌కు నో రిలీఫ్

- ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేసిన ఢిల్లీ సీఎం
- ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపణ
- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ
- కౌంటర్ దాఖలు చేసేందుకు ఏప్రిల్ 2 వరకు ఈడీకి టైమ్



వివరాలు 2లో

# 10 ఎంపీ సీట్లు.. 35 శాతం ఓట్లు!

## తెలంగాణలో కమల దళం టార్గెట్

| | | |
|---|---|---|
| రాష్ట్రంలో కాంగ్రెస్ కట్టడికి పక్కాప్లాన్ | సిట్టింగ్ సీట్లతో పాటు ఆరు సీట్లపై ఫోకస్ | గ్రేటర్ చుట్టుపక్కల సెగ్మెంట్లలో గెలుపే లక్ష్యం |
| ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి రిపోర్టులు | ప్రతి బూత్ నుంచి 5 గురు కార్యకర్తల తయారీ | స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు వ్యూహం |

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలను బీజేపీ భవిష్యత్‌కు పునాదిగా ఉపయోగించుకోవాలని భావిస్తోందా? పార్లమెంట్ సీట్లతో సరిపెట్టకుండా.. ఆ బేస్‌మెంట్లపై రాష్ట్రంలో కాషాయ పార్టీని విస్తరించే ప్రణాళికలు పెట్టుకుందా? కమల దళం ఏక కాలంలో అమలు చేయాలనుకుంటున్న ఆ వ్యూహాలు ఏంటీ? బరాబర్ ఎన్ని ఎంపీ సీట్లు గెలవాలన్న టార్గెట్‌తో తెలంగాణ బీజేపీ రంగంలోకి దిగింది? తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ సీట్లకు బీజేపీ అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ లెక్కన క్లారిటీ వచ్చేయడంతో ఇక ఎన్నికల వ్యూహాలపై ఫోకస్‌పెట్టింది. అన్నింటికీ ఒకటే మంత్రం అన్నట్టుగా కాకుండా... తమకు బలం ఉన్న, బలం లేని నియోజకవర్గాలను విడి విడిగా లిస్టౌట్ చేసుకుని ఎక్కడికక్కడ ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.



పార్టీ శ్రేణులకు కూడా ఆ కోణంలోనే దిశా నిర్దేశం చేశారని తెలుస్తోంది. రాష్ట్రంలో కనీసం పది లోక్‌సభ సీట్లు,35 శాతానికి పైగా ఓట్లు సాధించాలని హైకమాండ్‌టార్గెట్ పెట్టినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభావం తెలంగాణలోనే ఎక్కువ ఉండడంతో ఇక్కడే కట్టడి చేయాలన్న ఆలోచనతో బీజేపీ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అందుకే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నది పార్టీ వర్గాల టాక్. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి రిపోర్టులు ఢిల్లీ వెళ్తున్నాయని సమాచారం. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన సర్వేలను నిత్యం తెప్పించుకుంటూ విశ్లేషించి మిగతా 2లో



# ట్యాపింగ్ నిజమే..

## ఒకరిద్దరి ఫోన్లు ట్యాప్ చేసి ఉండొచ్చు

- దానికి ఇంత రాద్ధాంతమా?
- సీఎం రేవంత్ రెడ్డి, యూట్యూబ్ కుక్కలకు ఓటుతోనే సమాధానం చెప్పాలి
- మల్కాజ్ గిరిలో కేసీఆర్ నిలబడ్డారని భావించి ఓటు వేయండి
- అర్వింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం తప్పు అని రాహుల్ అంటడు
- కవితను అరెస్ట్ చేయడం కరెక్ట్ అని రేవంత్ అంటాడు
- ఇదేం రాజకీయం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పది లక్షల మంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని యూట్యూబుల్లో వీడియోలు పెడుతున్నారని .. ఒకరిద్దరు ఫోన్లు ట్యాప్ చేసి ఉండవచ్చని.. దానికే ఎందుకు ఇంత రాద్ధాంతమని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుకుంటే యూట్యూబ్‌లో మొరిగే కుక్కల దాకా.. ఓటుతోనే సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శూన్యంలో నుంచి సునామీ పుట్టించిన నాయకుడు కేసీఆర్‌ను పట్టుకొని మాట్లాడుతుంటే మీకు ఎంత బాధ ఉందో మాకు అంతే ఉందని కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ పరిధిలోని పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షల్లో కేటీఆర్ పాల్గొన్నారు. మల్కాజ్‌గిరిలో జరిగే పోటీ.. కేవలం వ్యక్తుల మధ్య కాదు.. పోటీ మూడు పార్టీల మధ్య. కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో తుఫానులా మెజార్టీ ఇచ్చారు. మూడు లక్షల యాభై ఓట్ల మెజార్టీ వచ్చింది. కాబట్టి ఇప్పుడు ఇతర పార్టీలు మూడున్నర లక్షలు దాటి ముందుకు వచ్చి గెలవాలి. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి. కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలి. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి. కాబట్టి ప్రతి వాడ తిరిగి ప్రచారం చేయాలి. రాగిడి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు బ్రహ్మాండంగా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెసోళ్ల మాటలు వింటుంటే రక్తం మరుగుతది. హైదరాబాద్‌లో తన్నినట్లే మరోసారి మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, చేవెళ్లలో జాడిచ్చి తన్నాలని పిలుపునిచ్చారు. దాంతో వారి నోరు మూత పడవాలి. అడ్డమైన కారు కూతలు మూతపడాలంటే కారు

మిగతా 2లో

# బాధితులమంతా ఒక్కటవుదాం

- బీజేపీ నేత రఘునందన్‌రావు పిలుపు
- ఫోన్‌ట్యాపింగ్‌పై డీజీపీకి కంప్లైంట్
- రాజగోపాల్ రెడ్డి, వివేక్‌కూడా ఫిర్యాదు చేయాలి
- పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తీగ లాగితే డొంక కదిలినట్టు.. ఈ కేసులో ఎంతోమంది ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు రోజుకో వార్త వినిపిస్తోంది. అయితే ఏకంగా సీఎం రేవంత్ పై ట్యాపింగ్ జరిగిందని ఆరోపణలు మిగతా 2లో

# ప్రజలకు న్యాయసేవలు మరింత అందాలి

- హైకోర్టు, అన్ని కోర్టుల్లోనూ సౌలతుల్లేవ్
- సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్
- కొత్త కోర్టు భవన నిర్మాణానికి భూమిపూజ



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పులు రావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో కోర్టులు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని, మారిన కాలంతోపాటు కోర్టుల్లోనూ మార్పులు వస్తున్నాయన్నారు. యువత వేగంగా మార్పులు కోరుకుంటోందన్నారు.

“కింది కోర్టుల్లోనే కాదు.. హైకోర్టుల్లోనూ మౌలిక సౌకర్యాల కొరత ఉంది. కొత్త హైకోర్టు కోసం చొరవ మిగతా 2లో

### చెంగిచెర్లలో

# బండి సంజయ్ పర్యటన

### పోలీసుల ఓవరాక్షన్‌తో హడావిడి..



**విశాల భారతి, సిటీ బ్యూరో:**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని చెంగిచెర్లలో హైటెన్షన్ నెలకొంది. హోలీ పండుగ సందర్భంగా మంగళవారం రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డవారిని పరామర్శించేందుకు బండి సంజయ్ అక్కడికి వచ్చారు. అయితే పోలీసులు బ్యారికేడ్లు అడ్డుపెట్టడంతో సంజయ్, కార్యకర్తలు ఆగ్రహించారు. వాటిని తోసుకుంటూ ముందుకు కదిలారు. బండి సంజయ్ బాధితులను పరామర్శించి, వారితో మాట్లాడారు.

# మా దేశ వ్యవహారాల్లో మీ జోక్యమేంటి?

- అమెరికాపై భారత్ మండిపాటు
- కేజ్రీవాల్ అరెస్ట్ పై స్పందించిన అగ్రరాజ్యం
- తీవ్రంగా స్పందించిన భారత్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది. మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా.. తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. దిల్లీలోని యూఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది.

ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు. దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. “దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు” అని అగ్రరాజ్యానికి విదేశాంగ శాఖ స్పష్టంగా చెప్పింది.

కేజ్రీవాల్ అరెస్టుపై ఈమెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ మిగతా 2లో

# కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

## పంతం నెగ్గించుకున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి





**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికే పార్టీ నేతలు, క్యాడర్ తో సంప్రదింపులు పూర్తి చేసింది. అందుకు అనుగుణంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల జాబితాను రూపొందించారు. పార్టీ అధిష్టానాన్ని సంప్రదించిన తర్వాత భువనగిరి, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్ నియోజకవర్గాలకు ఎనిమిది మంది అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు. హైకమాండ్ సమావేశంలో పాల్గొని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మరో ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. ఆయన వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఉన్నారు. మిగతా 2లో

# ట్యాపింగ్ నిజమే..





మొదటిపేజీ తరువాయి

వంద కిలోమీటర్ల వేగంతో ఉరకాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మనిషా..? రాహుల్ మనిషా..? మోదీ మనిషా..? అర్థం కావడం లేదు. నరేంద్ర మోదీ దొంగ అని రాహుల్ అంటే, రేవంతేమో మోదీ బడే బాయ్ అంటడు. రాహుల్ గాంధీ అదానీ ఫ్రాడ్ అంటుంటే.. అదానీ హమారే ఫ్రెండ్ అంటుండు రేవంత్. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ అంటుంటే.. రేవంత్ రెడ్డేమో తెలంగాణను గుజరాత్ మోడల్ చేస్తా అంటుండు. మైనార్టీల కొపంలు పుచ్చుకుని, బుల్డోజర్లతో ఇండ్లు కూలగొట్టి, దిక్కుమాలిన పనులు చేసి హిందూ - ముస్లిం ఫీలింగ్ తెస్తావా..? లిక్కర్ స్కాం లేదు.. మన్ను లేదు.. అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం తప్పు అని రాహుల్ అంటడు.. రేవంత్ రెడ్డేమో కవితను అరెస్టు చేయడం కరెక్ట్ అని అంటడు. అసలు రేవంత్ ఎవరి మనషి..?ఆలోచించాల్సిన అవసరం ఉన్నది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్క ఓటు రేవంత్ రెడ్డి పార్టీకి వేసినా అది అల్టిమేట్‌గానే బీజేపీకి లాభం అయితది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ బీజేపీలోకి జంప్ అవుతాడు. ఈ మాట అన్నప్పుడు రేవంత్ ఖండించడం లేదు. ఆయన మొదట ఏబీవీపీలో ఉన్నారు. ఆ తర్వాత టీఆర్ఎస్, అక్కడ్నుంచి టీడీపీ, కాంగ్రెస్‌లో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ మాతృసంస్థ బీజేపీలోకే పోతడు. పచ్చి అవకాశవాది రేవంత్ రెడ్డి.. ఆయనకు మరో ఎజెండా లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 10 ఎంపీ సీట్లు.. 35 శాతం ఓట్లు!

మొదటిపేజీ తరువాయి

వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. బీజేపీ 4 సిట్టింగ్ స్థానాలైన సికింద్రాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, మల్కాజ్ గిరి, భువనగిరి స్థానాల్లో ఎట్టి పరిస్థితుల్లో కాషాయ జండా ఎగురేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్టు తెలిసింది. అలాగే నాగర్ కర్నూల్, వరంగల్ నియోజక వర్గాలలో కూడా పార్టీ గ్రాఫ్ రోజు రోజుకూ పెరుగుతున్నట్టు టీ బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ 12 నియోజక వర్గాలను ఏ, బీ కేటగిరీలుగా విభజించి ప్లాన్స్ రెడీ చేసుకుంటున్నారట.



ఇక బలహీనంగా ఉన్నామనుకుంటున్న పెద్దపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, నల్గొండల్లో ఇంప్రూవ్ కావడానికి ఏం చేయాలనే దాని పై కమలం కసరత్తు జరుగుతోందంటున్నారు. మోడీ చరిష్మా, పార్టీ పట్ల ఉన్న సానుకూల వాతావరణంతో ఆ నియోజక వర్గాల్లో కూడా బలపడే ప్రయత్నాలను గట్టిగానే చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ప్రతి బూత్ నుంచి కనీసం ఐదుగురు కార్యకర్తలు తయారు చేయాలన్నది పార్టీ ప్లాన్‌గా తెలిసింది. వివిధ క్షేత్రాలు, ధార్మిక సంస్థల సహకారంతో బలహీన నియోజక వర్గాల్లో పాగా వేయాలన్న ప్లాన్ ఉన్నట్టు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికలను తెలంగాణలో లాంచ్ ప్యాడ్‌గా ఉపయోగించుకోవాలని బీజేపీ పెద్దలు అనుకుంటున్నారట. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా ఈ ప్రభావం తగ్గకుండా స్థానిక సంస్థల ఎన్నికలకి ఉపయోగ పడేలా చూసుకోవాలన్నది పార్టీ ప్రణాళికగా తెలిసింది. మొత్తంగా ఎంపీ ఎలక్షన్స్ ప్లానింగ్‌నే పక్కాగా చేసుకుని బలమైన శక్తి గా ఎదగడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా మారుమూల ప్రాంతాలకు వెళ్లాలనుకుంటోంది కమలం పార్టీ. అదే సమయంలో ఎంపీ ఎలక్షన్స్ ఫలితాలను విశ్లేశించి తదుపరి అడుగులు ఉంటాయన్న వాదన కూడా వినిపిస్తోంది. దీంతో కాషాయ పార్టీ ప్లాన్స్‌ని పరిశీలకులు, రాజకీయ ప్రత్యర్థులు జాగ్రత్తగా గమనిస్తున్నారు.

# కేజ్రీవాల్ కు నో రిలీఫ్

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజ్రీవాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం కేజ్రీవాల్ స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజ్రీవాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.

## ప్రజలకు న్యాయసేవలు మరింత అందాలి

మొదటిపేజీ తరువాయి

తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజేను అభినందిస్తున్నా. కొత్త భవనంలో స్త్రీలు, దివ్యాంగుల వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాలుండాలి. న్యాయ వ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి. సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వాడుకోవాలి. ఇటీవల ఈకోర్టు పథకంలో భాగంగా పలు చోట్ల ఈ సేవా కేంద్రాలు ఏర్పాటయ్యాయి''అని పేర్కొన్నారు. నూతన హైకోర్టు నిర్మాణానికి రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో నుంచి 100 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నేతలు ఎవరు కూడా కార్యక్రమంలో పాల్గొనలేదు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్‌నర్సింహా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే పలువురు జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# అల్లా దయతోనే సేవా కార్యక్రమాలు

**టీఎన్జీవో హైదరాబాద్ ప్రెసిడెంట్ ముజీబ్ • రంజాన్ సందర్భంగా ఉద్యోగులకు 'దావత్ ఎ ఇఫ్తార్'**

విశాల భారతి, సిటీ బ్యూరో:

అల్లా దయ, తన తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్ల ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని టీఎన్జీవో హైదరాబాద్‌డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్‌ముజీబ్ పేర్కొన్నారు. రంజాన్ వేడుకను పురస్కరించుకుని బుధవారం నాంపల్లి లోని గృహకల్ప ఆఫీస్‌లో దావత్ ఎ ఇఫ్తార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముజీబ్ టీఎన్జీవో ఉద్యోగులు, స్థానికులకు చక్కని విందు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆయురారోగ్యాలతో ఉండాలని మౌలానా మహమ్మద్ రియాజుద్దీన్ రక్షబంధీ , మౌలానా మహమ్మద్ ఖలీముద్దీన్ తో నమాజ్ నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌మాట్లాడుతూ ఎమ్ఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో, దేవాలయాల్లో , అనాథాశ్రమాల్లో అన్నదానం, అవసరమైన సరుకులు అందించడం, ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నానన్నారు. ఇఫ్తార్ దావత్‌లో పాల్గొన్న ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్షులు, సెక్రటరీలు, సభ్యులు, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈవెంట్‌లో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొల్లు కిషన్, టీజీవో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్, సెక్రటరీ సత్యనారాయణ, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కొండల్ రెడ్డి, శైలజ పాల్గొన్నారు.




# బాధితులమంతా ఒక్కటవుదాం

మొదటిపేజీ తరువాయి

రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత రఘు నందన్ రావు రియాక్ట్ అయ్యారు. ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర డీజీపీకి కంప్లైంట్‌చేశారు. ఈ కేసులో బీఆర్ఎస్‌నాయకుల పాత్ర లేకుండా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాధ్యం కాదని రఘునందన్ అన్నారు. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. మునుగోడు బై ఎలక్షన్‌టైమ్‌లో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని రఘునందన్‌రావు ఆరోపించారు. దీనిపై ప్రస్తుతం అధికారపార్టీలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్ కూడా డీజీపీకి కంప్లైంట్‌చేయాలని కోరారు. ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలను కూడా విచారించాలని డిమాండ్ చేశారు. అప్పటి అధికార నాయకుల ప్రమేయం లేకుండా ట్యాపింగ్ ఎలా సాధ్యమని రఘునందన్ ప్రశ్నించారు. 'భద్రత మాదే, బాధ్యత మాదే' అంటున్న పోలీసులు చర్యలు తీసుకోరా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రియాక్ట్ అయ్యారు. బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన మల్కాజ్‌గిరి నియోజకవర్గ నేతల సమావేశంలో ఈ వ్యవహారంపై స్పందించారు. ఒకరివో.. ఇద్దరివో ఫోన్ ట్యాప్ కావచ్చునని.. అంత మాత్రాన బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల అమలును పక్కకు పెట్టి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అంతర్జాతీయ కుట్రగా మలిచే ప్రయత్నం చేస్తుందని, దమ్ముంటే విచారణ చేపట్టాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మా దేశ వ్యవహారాల్లో మీ జోక్యమేంటి?

మొదటిపేజీ తరువాయి

అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై దిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. ''భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగించుకోవచ్చు'' అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. ఆ దేశ రాయబారికి సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.



## సునీత.. రబ్రీ దేవిలా మారబోతున్నారా?

- దాణా స్కామ్ లో లాలూ అరెస్టయినప్పుడు
- రబ్రీ ఇలాగే ప్రవర్తించారు బీజేపీ
- త్వరలో రాజకీయాల్లోకి సునీత
- జోరుగా ఊహాగానాలు

విశాల భారతి,స్టేట్ బ్యూరో :

మద్యం విధానానికి సంబంధించిన వ్యవహారంలో నిజానిజాలను న్యాయస్థానంలోనే అరవింద్ కేజ్రీవాల్ వెల్లడిస్తారని ఆయన సతీమణి సునీత పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈడీ కస్టడీ నుంచి కేజ్రీవాల్ ఇచ్చిన సందేశాన్ని ఆమె వినిపించడంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. కేజ్రీవాల్ కూర్చునేచోట నుంచే సునీత వీడియో రికార్డు చేసినట్లు కనిపించిందని.. బిహార్‌లో రబ్రీ దేవి మాదిరిగానే సునీత కూడా మారనున్నారనే అనుమానం వ్యక్తం చేసింది. 'దాణా కుంభకోణంలో లాలూ ప్రసాద్ యాదవ్ అరెస్టయినప్పుడు రబ్రీ దేవి ఇలానే ప్రకటనలు చేసేవారు. క్రమంగా ఆ కుర్చీని చేజిక్కించుకున్నారు' అని సునీతను ఉద్దేశిస్తూ కేంద్ర మంత్రి అనురాగ్ వ్యాఖ్యానించారు. విలువల గురించి మాట్లాడే కేజ్రీవాల్, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరాహార దీక్షలకు దిగే ఆయన అవినీతి ఊబిలో కూరుకుపోయారని ఆరోపించారు. అయితే, ఢిల్లీ ముఖ్యమంత్రిగా సునీత తాత్కాలిక బాధ్యతలు స్వీకరించవచ్చనే ఊహాగానాల నేపథ్యంలో కేంద్ర మంత్రి మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు, కేజ్రీవాల్ స్థానంలో కూర్చొని.. సునీత వీడియో సందేశం వినిపించడంతో ఆమె త్వరలోనే రాజకీయాల్లోకి రానున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా 1997లో లాలూప్రసాద్ జైలుకు వెళ్లిన తర్వాత బిహార్ సీఎంగా రబ్రీ దేవి బాధ్యతలు చేపట్టడాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇదిలాఉంటే, లిక్కర్ స్కామ్‌లో నిజానిజాలను అరవింద్ కేజ్రీవాల్ మార్చి 28న కోర్టులో బయటపెడతారని సునీత వెల్లడించడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి

అయితే ఖమ్మం, భువనగిరి లోక్ సభ స్థానాలపై అటు పార్టీ నాయకుల్లో, ఇటు జనాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. డిప్యూటీ సీఎం భట్టి ఖమ్మం టికెట్‌ను తన సతీమణి నందినికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఇవ్వాలని పట్టుబట్టారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మికి భువనగిరి టికెట్ ఆశించారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ స్థానాలకు కూడా పలువురు ఆశావహులు ఉండటంతో అభ్యర్థుల ఎంపికను ఆసక్తిగా మారింది.



### కాంగ్రెస్ నాలుగో జాబితా విడుదల ..

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) సమావేశం ముగిసింది. ఢిల్లీలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరిగింది. మొత్తం 14 స్థానాలపై కసరత్తు పూర్తి చేశారు. అనంతరం అభ్యర్థుల జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఇందులో తెలంగాణకు చెందిన వారు నలుగురు ఉన్నారు. భువనగిరి అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ అభ్యర్థిగా టీ.జీవన్ రెడ్డి, మెదక్ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్, ఆదిలాబాద్ అభ్యర్థిగా ఆత్రం సుగుణను ఖరారు చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించారు.

## మహీంద్రా యూనివర్సిటీకి రూ.500కోట్లు

**ఆనంద్ మహీంద్రా కీలక ప్రకటన**



విశాల భారతి

మహీంద్రా యూనివర్సిటీకి సంబంధించి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ విశ్వవిద్యాలయానికి రూ.500కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. 202425 ఆర్థిక సంవత్సరం నుంచి వచ్చే ఐదేళ్లలో తమ కుటుంబం ఈ మొత్తాన్ని అందించనున్నట్లు ప్రకటించారు. యూనివర్సిటీని అత్యుత్తమ కేంద్రంగా మార్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందుకోసం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.100కోట్లు పక్కన పెట్టనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఈ యూనివర్సిటీ అనుబంధ విద్యా సంస్థ ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు మరో రూ.50కోట్లు ఇస్తామని ప్రకటించారు. 2020లో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరేట్ స్థాయిల్లో 35 ప్రోగ్రామ్‌లను అందిస్తున్నారు. ఇప్పటివరకు ఇందులో 4100 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 10శాతం పీజీ చేస్తున్నవారే. త్వరలోనే ఈ యూనివర్సిటీ కింద స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, లిబరల్ ఆర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆనంద్ మహీంద్రా వెల్లడించారు.



# ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు**

**ఎల్బీనగర్ విశాలభారతి:** ఎల్. బి నగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి నాయకత్వంలో,మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో 100 మందితో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా జక్కడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గత 9 సంవత్సరాలుగా ఈ దొంగ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లతో విసిగి పోయిన నాయకులు కార్యకర్తలు నేడు సమ సమాజ నిర్మాణం కోసం ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుంది అని అన్నారు.ఇంక రానున్న రోజుల్లో ఎల్. బి నగర్ కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు ఉంటాయన్ని జెక్కిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



# వంద అంబేద్కర్ చిత్ర పటాలు అందజేసిన బక్కని నర్సింగ్ రావు

**విశాలభారతి,కీసర :** కీసర మండల అంబేద్కర్ సంఘం నిర్వహిస్తున్న ప్రతి వారం జ్ఞానమల కార్యాక్రమం నిరంతరాయంగా 113 వారాలు పూర్తి చేసుకుంది.విజయవంతంగా ముందుకు పోతున్న విషయం బృహత్కార్యానికి,కార్యక్రమం చివర్లో ముఖ్య అతిధులకు డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్ర పటం బహుకరించి సన్మానించడం జరుగుతుంది.అందుకుగాను బుధవారం అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు 100 డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్రపటాలను కీసర మండల అంబేద్కర్ సంఘానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా బక్కని నర్సింగ్ రావు మాట్లాడుతూ కీసర మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతి వారం జరుగుతున్న జ్ఞానమల కార్యక్రమం చూసి చాలా గొప్పగా చేస్తున్నారు అని అర్షం వ్యక్తం చేశారు. అనంతరం సంఘం సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమం చేస్తున్న అంబేద్కర్ సంఘంనికి ఎప్పుడు అండగా ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్,ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు బక్కని కుమార్,కోశాధికారి కానుకుంట శ్యామ్,సంయుక్త కార్యదర్శులు కంచెమిది సంతోష్,మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు,గంగి ఆంజనేయులు,వేణుగోపాల్ మరియు కట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పెద్ద కంపెనీల్లో కొలువులు కోత

- 10 నిమిషాల వీడియో కాల్‌లో 400మంది తొలగింపు
- లేఆఫ్‌లు ప్రకటించిన బెల్ సంస్థ
- డెల్ ఉద్యోగులు కూడా ఇంటి బాట




**విశాలభారతి**

ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీల్లో ఉద్యోగాలు ఊడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యలు, ఇతరత్రా కారణాలతో చిన్నా, పెద్దా తేడా లేకుండా చాలా సంస్థలు ఉద్యోగాల కోతలు కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సంస్థ బెల్ లేఆఫ్‌లు ప్రకటించింది. కేవలం 10 నిమిషాల వీడియో కాల్‌లో 400లకు పైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల జరిగిన కంపెనీ వర్చువల్ గ్రూప్ మీటింగ్‌లో బెల్ మేనేజర్ ఈ లేఆఫ్ నోటీసును చదివి వినిపించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉద్యోగుల తొలగింపులపై కంపెనీ సీఈవో మిర్కో బిబిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థ పునర్వ్యవస్థీకరణ కోసం సంస్థాగత మార్పులు చేయనున్నామని, అందుకు కోతలు తప్పేలా లేవని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దాదాపు 4,800 మందిని తొలగించాలని ప్రణాళికలు వేస్తున్నట్లు వెల్లడించారు. కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో ఇది 9శాతానికి సమానం.

తాజా లేఆఫ్‌లపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది 'సిగ్గుచేటు' చర్య అని కెనడాకు చెందిన ఉద్యోగుల సంఘం 'యూనిఫోర్' దుయ్యబట్టింది. నిమిషాల వ్యవధిలో తొలగింపులపై ప్రకటన చేశారని, కనీసం ఉద్యోగులు ప్రశ్నలు అడిగేందుకు కూడా అనుమతి ఇవ్వలేదని ఆరోపించింది. ఓవైపు, వాటాదారులకు డివిడెండ్ పేఅవుట్‌ను పెంచుకుంటూ సామాన్య ఉద్యోగులను తొలగించడాన్ని తప్పుబట్టింది.

## డెల్‌లోనూ కోతలు..

అటు ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కూడా ఇదే బాట పట్టినట్లు తెలుస్తోంది. ఖర్చు తగ్గింపులో భాగంగా తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే, ఎంతమందికి ఉద్వాసన పలికారన్న దాన్ని మాత్రం వెల్లడించలేదు. గతేడాది ఈ సంస్థ ఏకంగా 6,650 మందికి లేఆఫ్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి డెల్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,20,000కు పడిపోయింది. గత కొన్నేళ్లుగా ఈ కంపెనీ పర్సనల్ కంప్యూటర్లకు డిమాండ్ తగ్గిపోయింది. దీంతో నష్టాలను చవిచూస్తోంది. గత నెల ప్రకటించిన నాలుగో త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ ఆదాయం 11శాతం తగ్గింది. ఈ క్రమంలోనే తాజా తొలగింపులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇక, వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనపై ఇటీవల డెల్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. పెనీ నిబంధనల ప్రకారం ఆఫీసుకు రానివారికి ప్రమోషన్లు ఉండవని తేల్చి చెప్పింది.







వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో రుక్మిణీ సత్యభామ సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారిని అశ్వ వాహనంపై పారు వేట కార్యక్రమంలో ఎడ్ల బండ్లు తిప్పారు. అందులో భాగంగా స్వామివారికి గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మంగళ హారతి తో స్వామివారిని దర్శించుకున్నారు.

– విశాల భారతి, స్టేట్‌బ్యూరో






# రాజ్యాధికారమే ఎజెండా

**పార్టీ ఎంపీ అభ్యర్థుల ప్రకటన**

**సికింద్రాబాద్, విశాల భారతి :** హబ్సిగూడా లోని రాష్ట్ర బీఎంపీ కార్యాలయం హైదరాబాద్ లో లోకసభ అభ్యర్థుల ఎంపిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ ) మొదటి జాబిత అభ్యర్థులను రాష్ట్ర అధ్యక్షులు మా. అంసోల్ లక్ష్మణ్ ప్రకటించారు.నాగర్ కర్నూల్ గడ్డం విజయ్ నిజామాబాద్ దేవతి శ్రీనివాస్, మల్కాజగిరి ఉప్పులేటి రాజేందర్,ఆదిలాబాద్ భూక్యా రాజు పెద్దపల్లి మొయ్యి వేణుగోపాల్ లను ప్రకటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొ ధర్మయ్య,రాష్ట్ర కార్యదర్శి ఎండీ. ఫయూముద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. నరేందర్ పవార్, స్టేట్ సెక్రటరీ మహమ్మద్ అన్సారీ , పాల్గొన్నారు.

# పది పాసైతే ఈ - ప్రభుత్వ ఉద్యోగాలు

## జీతాలు కూడా భారీగానే • ఆ ఉద్యోగాలు ఏంటో ఒకసారి పరిశీలిద్దాం

**విశాలభారతి**

పదవ తరగతి చదివిన వారికి కూడా ఇప్పుడు ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి. చాలామంది ఆర్థిక పరిస్థితి కారణంగా పదో తరగతి లేదా ఇంటర్ తరువాత చదువుకు స్వస్తి పలుకుతారు. కుటుంబ బాధ్యతల కారణంగా ఏదో చిన్న చితకా పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అయితే పదో తరగతి అర్హతతో కూడా చాలా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు. దేశ రక్షణ దళాలు, రైల్వేలు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ జాబ్స్‌కు ప్రిపేర్ కావచ్చు. జీతాలు కూడా భారీగా ఉంటాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పదో తరగతి అర్హతగా ఉన్న పరీక్షలేంటో పరిశీలిద్దాం.

### కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్

కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో లోయర్ డివిజనల్ క్లర్క్, డేటా ఎంట్రీ ఆపరేటర్, పోస్టల్/సార్టింగ్ అసిస్టెంట్ వంటి వివిధ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సీహెచ్ఎస్ఎల్ పరీక్షను నిర్వహిస్తుంది. పదో తరగతి పాసైన అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

### కానిస్టేబుల్ ఎగ్జామ్స్

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్స్ పాత్ర కీలకం. ఈ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌కు చాలా రాష్ట్రాలు పదో తరగతి అర్హతతో పరీక్షలను నిర్వహిస్తున్నాయి.

### పోస్టల్ డిపార్ట్ మెంట్ ఉద్యోగాలు

ఇండియా పోస్ట్ పదో తరగతి అర్హతతో వివిధ పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేపడుతుంది. అందులో గ్రామీణ డాక్ సేవక్ (GDS) వంటి ఉద్యోగాలు ఉన్నాయి.

### బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ ట్రేడ్స్‌మన్

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వివిధ విభాగాల్లో కానిస్టేబుల్ ట్రేడ్స్‌మన్ ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. 10వ తరగతి పాసైన వారు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.



### సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కానిస్టేబుల్ జీడీ

సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) ఉద్యోగాల భర్తీకి ఏటా రిక్రూట్‌మెంట్ చేపడుతుంది. పదో తరగతి అర్హతతో ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుంది.

### ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్-సి సివిలియన్ పోస్టులు

మల్టీ టాస్కింగ్ స్టాఫ్, లోయర్ డివిజన్ క్లర్క్, కుక్ వంటి వివిధ గ్రూప్ సి సివిలియన్ పోస్టుల రిక్రూట్‌మెంట్‌ను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పదో తరగతి అర్హతతో చేపడుతుంది.

### ఆర్ఆర్‌బీ గ్రూప్-డి రిక్రూట్‌మెంట్

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ వివిధ టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌లలో ట్రాక్ మెయింటెనర్, హెల్పర్/ అసిస్టెంట్ వంటి వివిధ పోస్టుల కోసం గ్రూప్‌డి పరీక్షలను నిర్వహిస్తుంది.

### ఇండియన్ కోస్ట్ గార్డ్ నావిక్ (జనరల్ డ్యూటీ)

ఇండియన్ కోస్ట్ గార్డ్ పదో తరగతి అర్హతతో నావిక్ జీడీ పోస్టులను భర్తీ చేస్తుంది.

### ఇండియన్ ఆర్మీ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఆర్మీ సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ క్లర్క్/ స్టోర్‌కీపర్ టెక్నికల్ వంటి వివిధ పోస్టుల రిక్రూట్‌మెంట్‌ను పదో తరగతి అర్హతతో చేపడుతుంది.

### ఇండియన్ నేవీ ట్రేడ్స్ మన్ మేట్

ఇండియన్ నేవీ పదో తరగతి అర్హతతో వివిధ రకాల ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. అందులో ఒకటి ట్రేడ్స్‌మన్ మేట్ రిక్రూట్‌మెంట్. ఎంపికయ్యే అభ్యర్థులకు నెలకు జీతం రూ.18,000 నుంచి 56,900 మధ్య లభిస్తుంది.

# మెడలో మిరపకాయల దండతో నామినేషన్

**ఇండిపెండెంట్ అభ్యర్థి వినూత్న వేషధారణ**

**విశాలభారతి**

దేశంలో లోక్‌సభ తొలి విడత ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ జోరందుకుంది. తొలి విడత నామినేషన్‌ల దాఖలుకు బుధవారం ఆఖరిరోజు కావడంతో మంగళవారం పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు వేశారు. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు నియోజకవర్గానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి వినూత్న వేషధారణలో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నూర్ మహ్మద్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థి మెడలో మిరపకాయల దండలు, క్యాప్సికం దండలు వేసుకుని డప్పు కొడుతూ తన అనుచరులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అందుకు సంబంధించిన దృశ్యాలు కింది వీడియోలో ఉన్నాయి.





## ప్రభుత్వాసుపత్రి కూల్చటానికి టెండర్ ప్రక్రియ పూర్తి

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏరియా ఆసుపత్రి నిర్మించడానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. కావున ప్రస్తుతం వాడుకలో ఉన్న ఆసుపత్రి ఆవరణలో కొత్త ఆసుపత్రి నిర్మించడానికి పాత భవనం కూల్చివేయడానికి టెండర్ మార్చి 15న పేపర్ లో ప్రకటించడం జరిగింది. ఈ టెండర్ కు పదిమంది వరకు డిడిలు కట్టగా మార్చి 27 అంటే బుధవారం 12 గంటలకు వేలం పాటలు పాడగా డబ్బులు ఎవరు ఎక్కువ పలికితే వారికి ఈ కూల్చడానికి కాంట్రాక్టు ఇవ్వడం జరుగుతుంది. ఈ వేలం పాటకు 8 మంది సభ్యులు హాజరయ్యారు. ఇందులో ఎస్.ఏ ట్రేడర్స్ అండ్ డిమాలేషన్ ఓనర్ షేక ్హంజధ్ అనే కాంట్రాక్టర్ 2 లక్షల రెండు వేలకు భవనాన్ని కూల్చి ఇవ్వడానికి పాట పాడి ఈ టెండర్ ను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ శివశంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశాంత్, ఆప్తల్ మిక్ ఆఫీసర్ హరినాథ్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం

- జిల్లాలోని రౌడీషీటర్లకి కౌన్సిలింగ్
- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా
- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



**మంచిర్యాల, విశాల భారతి:** ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల జిల్లాలోని రౌడీషీటర్లలో మార్పు కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) కౌన్సిలింగ్ సదస్సు నిర్వహించారు. సీపీ నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.





# 2030 నాటికి మానవ మేధస్సుతో సరిపోలే కృత్రిమ మేధస్సు

**గీతం కార్యశాలలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గత**

**పటాన్ చెరు, విశాలభారతి:** రానున్న ఐదారేళ్లలో, బహుశా 2030 నాటికి మానవ మేధస్సుతో కృత్రిమ మేధ (ఏఐ) సరిపోలుతుందని, ప్రస్తుతం అది మనం నిర్దేశించిన పని చేయడానికే పరిమితమైందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఏఐలో ప్రఖ్యాత నిపుణుడు డాక్టర్ సిబా ఉద్గత అంచనా వేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ సాధించడానికి సాధారణ జ్ఞానంతో కూడిన కృత్రిమ మేధ నమూనాలను అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. సమాచార (డేటా) సేకరణలో గోప్యత, భద్రత, న్యాయబద్ధతల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధ అభివృద్ధి ఆవశ్యకతను ప్రొఫెసర్ ఉద్గత చెప్పారు. కృత్రిమ మేధలో శోధించేవారు, తాము కనుగొన్నది సమాజంపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమస్యను గుర్తించి, దానిని నిర్వహించి, అందుకు తగ్గ పరిష్కారాలను చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతీయ నిపుణులు సమస్యకు పరిష్కారం కనుగొనడంలో దిట్ట అయినా, దానిని గుర్తించి, నిర్వచించడంలో వెనుకబడినట్టు డాక్టర్ ఉద్గత చెప్పారు. వేగంగా మారుతున్న కృత్రిమ మేధ రంగంలో పునఃనైపుణ్యం పొందం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ఆవశ్యకతను జియో ప్లాట్ఫారం ప్రిన్సిపల్ డేటా సైంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కునూర్ చెప్పారు. ఈ రంగంలో రాణించాలంటే, పరిశ్రమ భాగస్వామ్యంతో నిరంతర అభ్యాసంతోపాటు ఇతరులతో కలిసి పనిచేయాలని సూచించారు. ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ రాధికా మామిడి, ఆవిష్కరణల సాకారంలో యువత పాత్రను చెప్పారు. భవిష్యత్తు కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. వర్చువల్ సభాధ్యక్షత వహించిన గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ మాట్లాడుతూ, గణితం, కృత్రిమమేధ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషించాలని, ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాదాపు 150 నుంది పాల్గొన్న ఈ వర్క్ షాప్, కృత్రిమ మేధ, పెద్ద భాషా నమూనాలలో తాజా పురోగతులపై చర్చ, పరస్పర సహకారానికి వేదికగా నిలిచింది. కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ మోతహర్ రెజా, సమన్వయకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృష్ణ, కుమ్మరి తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.



## అంబేద్కర్ గ్రామ కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి, విశాల భారతి:** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య ఆదేశాల మేరకు, మండల కన్వీనర్ ఎల్తురి ప్రేమ్ రాజ్ అధ్యక్షతన బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం పాల్గొన్నారు. ముందుగా కమిటీ సభ్యులను ఎనుకున్నారు. అధ్యక్షునిగా శిఖ సురేష్, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా క్రాంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మాట్లాడుతూ ఆర్థిక రంగాలలో దళిత, పీడిత ప్రజలకు సమాన హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్ సామాజిక విప్లవ కారుడని కొనియాడారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ మూతికి ముంత, ముడ్డికి చీపురు కట్టి దళితులను బానిసలుగా చూసిన మను ధర్మాన్ని తగలబెట్టి స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావాన్ని పెంపొందించి భారత రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ బాటలో ప్రయాణించి తోటి వారిని సమానత్వంతో చూసె నవసమాజ నిర్మాణానికి అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, తాడూరి చిరంజీవి, వేల్పుల రాజేష్, అనురాగ్, పులి కరుణాకర్, శిఖ అశోక్, శ్రీనాథ్, పవన్, జీవన్, సుధీర్, నీరజ్, రాజు, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**బిజెపి ఎంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** పట్టణంలోని మందమర్రి మార్కెట్లో మంగళవారం సాయంత్రం బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్లో బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో గద్దెనెక్కిందని ఇంత వరకు రైతులకు రైతుబంధు ఇవ్వలేదని, కొత్త పెన్షన్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని, మోడీ గెలిస్తే ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, డివి దీక్షితులు, ఆరుముళ్ళ పోశం, మేకల రమేష్, నరేష్, రొడ్డమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు పుస్తె మట్టెలు అందజేత

**చిగురుమామిడి, విశాల భారతి:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ రూట్ సూపర్వైజర్ సీతా రవి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలో కరీంనగర్ డేయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుడు బుర్ర స్వరూప రవిల కూతురు అనుశ వివాహానికి దాదాపు 20వేల రూపాయల విలువ చేసే పుస్తె మట్టెలను నూతన వధూవరులకు అందజేసినట్లు చెప్పారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్న డెయిరీ కరీంనగర్ డెయిరీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షులు గుళ్ళ రవి, పాలక వర్గ సభ్యులు నరేందర్ సింగ్, రాజయ్య, నాగరాజు, సదయ్య, చంద్రయ్య, రవీందర్, రాజయ్య, రాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ధర్మేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

**సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ నవీన్**



**వనపర్తి, విశాల భారతి:** గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా పాత్ర కీలకమని సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ అన్నారు. బుధవారం గాంధీభవన్ లో అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడంతో వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్ పాల్గొన్నారు. అంతకుముందుకు అసెంబ్లీ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ ను ఘనంగా సన్మానించారు. వనపర్తిలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను, వంటి పలు అంశాలను చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలుపు కోసం ఎంత శ్రమించామో.. రేపు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అంతే స్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క ఓటరుకు ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ వంటి ప్రచార మాధ్యమాల ద్వారా పోస్ట్ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై, జరగబోయే కార్యచరణ పై అవగాహన కల్పించాలన్నారు.



## ఎన్నికల ప్రచారంలో గోమాస శ్రీనివాస్

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయనతో కలిసి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ప్రతి షాపుకు వెళ్ళి వ్యాపారస్తులను, ప్రజలను కలిసి పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అని.. పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేసింది అని రఘునాథ్ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఎంపీగా గెలిస్తే మోదీ నాయకత్వంలో ఇక్కడ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా కార్యదర్శి మాసు రజిని తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపనలో సురేష్ కుమార్ షెట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి:** రైకోడ్ మండలం కర్చల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ పాల్గొన్నారు.



## వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని స్టేషన్ రోడ్ లో గల బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయ పూజారులు కుశ కుమార చారి రమణ చారి ఆలయంలో హోమాలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తిని జిల్లా కేంద్రం చేసుకునేందుకే కాంగ్రెస్ లో చేరుతున్నా

- మల్లు రవిని గెలిపించుకుంటా
- మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తి ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని, ఉమ్మడి పాలమూరుతో పాటు ప్రత్యేకంగా కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మాజీ మంత్రి దాస్ తెలిపారు. తన చిరకాల మిత్రుడు.. ఆత్మబంధువు మాజీ ఎంపీ మల్లు రవిని మరోసారి ఎంపిగా బంపర్ మెజారిటీ తో గెలిపించుకునేందుకు తన వంతుగా క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తిలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్తరంజన్ దాస్ మాట్లాడారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు అత్యంత సమీపంలో ఉన్న కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకునేందుకు అన్ని భౌగోళిక మౌలిక వసతులు ఉన్నాయని అయితే నేతలు, పార్టీల మధ్య సఖ్యత లేకపోవడంతోనే జిల్లా కేంద్రం కావలసిన కల్వకుర్తి రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్దనే ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కల్వకుర్తి ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మరోసారి ఎంపీగా యోగ్యత మల్లురవికి మాత్రమే ఉందని బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన అభ్యర్థులకు కనీస అర్హత లేదని చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీతో తనకు దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉందని చిన్నచిన్న అంశాలతో విభేదించి పార్టీకి తాత్కాలికంగా దూరమయ్యానని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం తన సొంత ఇంటికి వెళుతున్నట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్లు బృంగి ఆనంద్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కారు మరియమ్మ ఉత్సవాలు ముగింపు

**విశాలభారతి, కీసర:** కీసరలో బుధవారం కారు మరియమ్మ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మొదటి రోజు నది నుండి అమ్మవారి ఘట్టాన్ని తీసుకొని ఆలయం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి బోనాలు పొంగలి వండి నైవేద్యం పెట్టారు. చివరి రోజు మళ్ళీ ఘట్టాన్ని ఆలయ నుండి మళ్ళీ నది వద్దకు తీసుకెళ్లే క్రమంలో భక్తులు సందడిగా డప్పు వ్యాయిధ్యలతో హోలీ ఆడుకుంటూ నదిలో నిమజ్జనం చేస్తారు.

## వీడిన అవిశ్వాస తీర్మానం



**ధర్పల్లి, విశాల భారతి :** ధర్పల్లి మండలంలోని ప్రాజెక్ట్ రామడుగు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రాజేంధర్ రెడ్డి పై జరిగిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. జాయింట్ రిజిస్ట్రార్ అండ్ డిస్ట్రిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం.. మార్చి 4న రామడుగు సొసైటీ పాలకవర్గ సభ్యుల్లో ఏడుగురు డైరెక్టర్లు చైర్మన్ డి.రాజేంధర్ రెడ్డి మీద అవిశ్వానికి నోటీస్, మోషన్ ఇవ్వడం జరిగిందని.. నోటీసుల కారణాలను పరిశీలించి మొత్తం 13 మంది పాలకవర్గ సభ్యుల్లో ఒకరు చనిపోవడంతో 12 మందికి డైరెక్టర్ లు మార్చి 11న నోటీసులిచ్చి అందరు పాలకవర్గ సభ్యులు మార్చి 27 బుధవారం అవిశ్వాస కార్యక్రమానికి హాజరుకావాలని కోరామని కానీ అవిశ్వాసానికి ఒక్కరు కూడా హాజరుకాకపోవడంతో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ చట్టం సెక్షన్ 34 ఏ, రూల్ 24 ఏ ప్రకారంగా కోరం ఏర్పడకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని అధికారులు ప్రకటించారు.



## మాజీ మంత్రి హరీష్ రావుతో గూగులోతు భీమా నాయక్ భేటీ

**మహబూబాబాద్ , విశాలభార తి:** బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు తో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ గుగులోతు భీమా నాయక్ బుధవారం హరీష్ రావ్ కి స్వగృహంలో భేటీ అయ్యారు. మంగళవారం అధిష్టానం నుండి ఫోన్ కాల్ రావడంతో రాత్రికి రాత్రే తన టీం తోటి హైదరాబాదులోని ననాక్ గూడ లోని తన స్వగృహంలో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీల కీలక పాత్ర పోషించారని, అందుకు మా లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ పూర్తి మద్దతు కాంగ్రెస్ కు ప్రకటించిన ఫలితం లేదని స్పష్టం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారని, దాంతోపాటు కార్పొరేషన్ పదవులుల లో సైతం లంబాడీలకు పెద్దపీట వేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా, కార్పొరేషన్ పదవులలో సైతం 90 శాతం రెడ్లకు కేటాయించారు తప్ప, లంబాడీలను చిన్న చూపు చూస్తున్నారని తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఏ పార్టీకి తొత్తు కాదని , ఎవరైతే లంబాడీలను గౌరవిస్తారో ఆ పార్టీలకే మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, సోషల్ మీడియా ఇంఛార్జి శివ వర్మ నాయక్, మంగిలాల్ నాయక్, రాందాస్ నాయక్, వీరన్న నాయక్, విజయ్ నాయక్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యం కాదు పాలకుల వైఫల్యమే

- రావి చెరువు ఒట్టిపోవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే
- బిఆర్ఎస్ తరపున ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**సూర్యాపేట, విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పంటలు ఎండిపోవడం ప్రకృతి వైపరీత్యం కాదు ముమ్మాటికీ పాలకుల వైఫల్యమే అనీ రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సూర్యాపేటలో నాలుగేళ్లుగా కాలేశ్వరం జలాల తో కళకళలాడిన రావి చెరువు ఒట్టిపోవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామ పరిధిలో కాలేశ్వరం చివరి ఆయకట్టు అయిన రావి చెరువును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జగదీష్ రెడ్డి బుధవారం సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన సోయిలేనితనానికి తోడు ప్రభుత్వ కక్షపూరిత వైఖరి నే ఈ దుస్థితి కి కారణం అన్నారు. సరిపడా నీళ్లు ఉన్నా,కెసిఆర్ , బిఆర్ఎస్ పై కక్షతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం శిక్ష వేసింది అన్నారు. ప్రభుత్వ అనాలోచిత చర్యతో ఆయకట్టు భూములు జాలు బట్టే పరిస్థితి నుండి పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది అన్నారు. గడిచిన మూడున్నర నెలల కాలంలో 100 టీఎంసీలు వృధాగాపోయినా కృంగిపోయిన పిల్లర్ల సాకుతో నీటిని పంపు చేయలేదన్నారు. కనీసం ఇరవై టీఎంసీలు ఎత్తిపోసినా పోచంపాడు నుండి రావిచెరువు వరకు ఒకఎకరం కూడా ఎండిపోయేది కాదన్నారు. కాలేశ్వరం నీళ్లు వాడితే కెసిఆర్ కు ఎక్కడ పేరు వస్తాదో అనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ముంచింది అన్నారు. అసమర్థ పాలన కారణంగా సూర్యాపేట నియోజకవర్గంలో 25వేల ఎకరాలు, ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల ఎకరాలలో పంట ఎండిపోయిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల జగ్గారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



**పటాన్ చెరు,విశాలభారతి:** టీజీఐఐసీ చైర్మన్, సంగారెడ్డి కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్ నిర్మల జయప్రకాష్ రెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సుకెందర్ రెడ్డి, రాంరెడ్డి, సమద్, అరుణ్ యాదవ్, మధు ముదిరాజ్, రాజేష్, దేవేందర్, చింటూ విజయ్, భువన్, గణేష్, శ్రీశైలం పాల్గొన్నారు.



## భారీగా పేలుడు పదార్థాల పట్టివేత

- అక్రమ రవాణకు మరిపెడ పోలీసుల చెక్
- 50 ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్, 6400జిలిటిన్ స్టిక్స్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మానుకోట ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్

**మరిపెడ, విశాలభారతి :** మానుకోట జిల్లాలో అక్రమ వ్యాపారాలకు తావు లేదని, అక్రమార్కులు తమ దందాలు మానుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మానుకోట ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ హెచ్చరించారు. బుధవారం ఆయన మరిపెడ మండల పరిధిలో భారీగా పట్టుబడిన పేలుడు పదార్థాల కేసుకు సంబంధించిన వివరాలను మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ ఎస్ఐ షేక్ తాహెర్ బాబా తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీరారం క్రాస్ రోడ్ సమీపంలో ఓ ట్రాలీ అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే పోలీసులు దానిని ఆపగా అందులోని వారు పారిపోతుండగా వారిని పట్టుకుని వాహనంలో తనిఖీ చేయగా భారీగా పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించటం జరిగింది. వెంటనే ఇద్దరిని అదుపులోకి తీసుకోని విచారించగా సదరు సరుకు వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్ తెలంగాణ జగదేవ్ పేట వెల్గటూరు మండలం, జగిత్యాల జిల్లా పేరుతో లైసెన్స్ ఉన్నట్లు గుర్తించారు. కాగా లైసెన్స్ ప్రకారం కేవలం నిర్ణీత పరిధి లో మాత్రమే ప్రేలుడు పదార్థాలు విక్రయించాలని, కానీ తక్కువ సమయంలో, ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో అక్రమంగా ప్రేలుడు పదార్థాలను అనుమతి లేని వారికి అమ్ముతున్నట్లు గుర్తించటం జరిగిందన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం జయదేవ్పట గ్రామానికి చెందిన కస్తూరి కుమార్, కస్తూరి సారయ్య, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన బాదావత్ కిషోర్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఇద్దరిని అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నారని త్వరలోనే అతన్ని కూడా అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. అదే విధంగా అక్రమార్కులను గుర్తించి వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.




## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

**డోర్నకల్, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టి నూతన చట్టాలను రద్దు చేయాలని, కోరుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో కాగడాల ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హెచ్ లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె బాబన్న, జిల్లా అధ్యక్షులు సామ పాపయ్యలు మాట్లాడుతూ.. నాడు బ్రిటిష్ వాడి దోపిడిని ఎండగట్టడంలో భగత్ సింగ్ పాత్ర మరువ లేనిదని వారు అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన తెల్లవాడి పరిపాలన పోయి నల్లవాడి పరిపాలన వచ్చింది. తప్పితే కొత్తగా మార్పు ఏమి రాలేదని ఆయన వారు అన్నారు. నాడు బ్రిటిష్ వారు ఏ విధంగా అయితే ప్రజలను దోపిడీ చేశారో నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా రైతులను, కార్మికులను, యువత, ప్రజలను అదేవిధంగా దోపిడీ చేస్తున్నారని, నూతన చట్టాలు తీసుకువచ్చి శ్రమదోపిడి చేస్తున్నారని, రైతులు పండించుకున్న పంటకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం లేకుండా చేస్తుందని, మద్దత్తు ధర అడిగితే రైతులని కాల్చి చంపింది అని, జిఎస్టి పేరుతో ప్రజల పై పన్నులు పెంచి దోచుకుంటున్నారని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచారాని, ప్రభుత్వ సంపాదన ని అంబానీ, ఆధాని లకి దోచిపెట్టింది అని వారు అన్నారు.



## హెల్ప్ ఏజ్ ఇండియా అధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

**పటాన్ చెరు,విశాలభారతి :** హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ టెలి హెల్త్ ప్రాజెక్ట్ లో భాగంగా బుధవారం పటాన్ చెరు గౌతమ్ నగర్, క్యాసారం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 100 మందికి ఉచితంగా దంత వైద్యం అందించడంతో పాటు దంతాల సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు అజయ్ కుమార్ దంత సంరక్షణ గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు రెండుసార్లు ఉదయం రాత్రి పడుకునే ముందు పళ్ళు తోముకోవాలని చెప్పారు. పొగాకు వాడటం, మద్యం సేవించటం, బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీములు, చెక్కర, కూల్ డ్రింక్స్ లాంటి బయట ఫుడ్స్ తీసుకోవడం మానేయాలని కోరారు. తిన్న తరువాత నీళ్ళతో పుకిలించటం వల్ల నోటి ఆరోగ్యనికి మంచిదని తెలిపారు. హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఇంచార్జ్ ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ డాక్టర్ల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దంతాలను సంరక్షించుకోవాలని సూచించారు. హెల్ప్ ఏజ్ ఇండియా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాసారం గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు గీతాంజలి, మమత, ప్రాజెక్టు సిబ్బంది పాత్లోత్ రుప్లా నాయక్, బొడ్డు అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.



## కదం తొక్కిన కలం వీరులు

- జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదు
- ఐఎంఏ చేసిన ప్రకటనపై జర్నలిస్టుల ఆగ్రహం
- జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లతా కు వినతి పత్రం అందజేత

**సూర్యాపేట, విశాలభారతి:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని,అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులను కించపరిచేలా (ఐఎంఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సోషల్ పేరుతో సోషల్ మీడియాలో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం లోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మధుబాబు హాస్పిటల్ పై తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు, టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని, మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో మీడియాను నల్ల గొర్రెలతో పోల్చడంతో పాటు మీడియా పై తస్మాత్ జాగ్రత్త అంటూ బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులను, వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా తాగుతున్నారని ఆరోపించారు. అలాంటి హాస్పిటల్ లపై పరిశోధనాత్మక వార్తలు రాస్తుంటే రాసే వారిపై నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, డాక్టర్లు విలేకరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు చలసాని శ్రీనివాసరావు, వజ్జె వీరయ్య యాదవ్, ఐతగాని రాంబాబు గౌడ్,డాక్టర్ బంటు కృష్ణ, నాయిని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయ వృత్తికి మించిన ఉద్యోగం లేదు

**సట్టు సోమయ్య ఉద్యోగ విరమణ**

**మరిపెడ, విశాల భారతి:** కాజీపేట మండలంలోని రాంపూర్ హైస్కూల్లో పదవీ విరమణ పొందుతున్న సట్టు సోమయ్య పదవి విరమణ సమావేశంలో జడ్పీఎస్ఎస్ ఎల్లంపేటకు చెందిన వారి శిష్యులు జర్పుల కాలునా యక్, మక్కా ఆంజన్ గౌడ్, కంచనపల్లి ఉపేందర్, లింగంపల్లి.దయానంద్ , కొ0డం.రమేశ్ బాబు ,పగిండ్ల లక్ష్మయ్య, బానోత్ జగన్ , డీఎస్ జ్యోతి ,డాక్టర్ రజిత కుమారి లు మాట్లాడుతూ సత్తు కాదు స్వర్ణమని ఈ సమాజానికి సందేశం ఇచ్చిన సౌమ్యులు సోమయ్య , దర్శనం కావాలంటే మేమే నిదర్శనం అని వివిధ రంగాలలో స్థిరపడిన అతని పూర్వ విద్యార్థులం మేమే సాక్ష్యం అని తెలియజేస్తున్నాం. సోమయ్య కేవలం తరగతి గదిలో 40 మందికి విద్యాబోధన చేసే ఉపాధ్యాయుడు కాదు సామాజిక ఉపాధ్యాయుడని కొనియాడారు



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**రామన్నపేట, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్లో కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల లక్ష్మమ్మ పెంటయ్య కూతురి వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ,ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగి నరసింహ, గాదె పారిజాత, నాయకులు కంభంపాటి శ్రీనివాస్ ,కోనూరు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దు

- అన్ని శాఖల అధికారులతో సమన్వయం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్

**సూర్యా పేట, విశాలభారతి:** మే నెలలో నిర్వహించనున్న లో పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలుకు ప్రజలు, మీడియా సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ కోరారు. ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గూర్చి బుధవారం ఎస్పి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా దిమీట్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు గాను పోలీస్ శాఖ సిద్ధంగా ఉన్నదని చెప్పారు. ఇతర శాఖలతోని కలుపుకొని సమన్వయంతో ముందుకు పోతున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల విలువ గల నగదు, బంగారం, వెండి సీజ్ చేశామని, అన్ని రకాలుగా అనుమతులు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి అమలులో తీసుకోవాల్సిన విషయాలపై చర్చించడం జరిగిందని, చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు నిరంతరం నిఘా పెట్టాయని వెల్లడించారు. తప్పుడు సమాచారాన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో సోషల్ మీడియాలో, వాట్సాప్ లలో ప్రచారం, ప్రసారం చేయవద్దని కోరినారు. పాత సమాచారాన్ని కొత్తదిగా చూపిస్తూ వ్యక్తులను, వ్యవస్థలను కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియాలో పోస్టులకు గ్రూపు అడ్మిన్ లు జాగ్రత్తలు వహించాలని, వాట్సాప్ లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్ లను కూడా బాధ్యులను చేస్తామని చెప్పారు. నిరంతరం మీడియా, సోషల్ మీడియా లపై పోలీసు నిఘా ఉంటుందని, తప్పుడు ప్రచారాలకు, ప్రసారాలకు, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే క్రిమినల్ చర్యలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు, ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి రవి, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు**

**సూర్యాపేట, విశాలభారతి:** గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు తెలిపారు. జిల్లా పరిధిలోని చివ్వెంల మండల కేంద్రంతో పాటు, మోతే మండలం నామవరంలో బుదవారం కలెక్టర్ సందర్శించారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ఆరా తీశారు. గ్రామాల్లోని చేతిపంపులను, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను, ఓపెన్ వెల్స్, బోరు బావులను పరిశీలించారు. తాగునీటి సమస్యలపై గ్రామస్తులను, మండల అదికారులు, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు మండల అధికారులు బోర్లు, బావులను గ్రామాల్లో పరిశీలించి తాగునీటి సమస్యలపై నివేదికలు తయారు చేస్తున్నరని, గురువారం నివేదిక అందిన వెంటనే సమస్యల పరిష్కారినికి ముందస్తు కార్యచరణ సిద్దం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు సాగునీరు అందించడానికి అన్ని ఏర్పాట్లను చేసి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మండల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, నీటి సమస్యలు, పోలింగ్ స్టేషన్లో ఏ ఎం ఎఫ్ ,బిఎంఎఫ్ లపై నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు సిహెచ్ కృష్ణయ్య, సంఘమిత్ర, మిషన్ భగీరథ డిఈ ఇంట్రా ఏయమ్. పాండు పాల్గొన్నారు.



## 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహణ

**నడిగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన "14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించినారు. 01042022 నుండి 31032023 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 316 పనులకు ఉపాధి హామీ కూలీలగాను 3,8207,420 చెల్లించినట్లు, మెటీరియల్ ఖర్చు,8,89,335 చెల్లింపు చేశారు. మొత్తం 3,90,96,755 చెల్లింపులు జరిగాయి. సామాజిక తనిఖీ కార్యక్రమానికి డిఆర్డిఓ మధుసూదన రాజు, అడిషనల్ డిఆర్డిఓ శిరీష, అంబుడ్స్ మెన్ లచ్చిరామ్ నాయక్, విజిలెన్స్ ఆఫీసర్ ఆశ,లత ఎంపీడీవో ఇమామ్, ఉపాధి సిబ్బంది ఏపీవో శ్రీనివాసరావు, నగేష్, ఈసీ శ్రీనివాస్, సి ఓ లు విజయ్, కృష్ణ, టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న రైతులు

**వ్యవసాయ పొలంకు రోడ్డు కావాలంటు ఆందోళన**

**విశాల భారతి,కీసర :** కీసరలో రైతులు ఫారెస్ట్ అధికారుల తీరుపై ఆందోళన చేశారు.వివరాల్లోకి వెళ్తే కీసర గ్రామానికి చెందిన రైతులను ఇబ్బంది పెడుతున్న ఫారెస్ట్ అధికారులు.ఎంతో కాలంగా కీసర పెద్దమ్మ చెరువు ఎదురుగా ఫారెస్ట్ భూములు ఉన్నాయి. అయితే ఫారెస్ట్ భూములు అనుకొని కీసర గ్రామానికి చెందిన కొంత మంది రైతులకు పట్ట భూములు కూడా ఉన్నాయి.కొన్ని ఏండ్ల నుండి ఫారెస్ట్ భూమి మధ్యలో నుండి వ్యవసాయ పొలంలోకి వెళ్తున్న రైతులు. పోయిన టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు జోగిని పల్లి సంతోష్ కుమార్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కీసర అటవీ భూములు దత్తతకు తీసుకున్నాడు. అప్పటి నుండి ఈ ఫారెస్ట్ భూములను ఏకో పార్క్ గా ఫారెస్ట్ అధికారులు. తీర్చిదిద్దుతున్నారు.
సర్వే నంబర్ 131 లో సుమారు 1500 ఎకరాల ఫారెస్ట్ భూమికి సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు..అదే క్రమంలో రైతులు పట్ట భూమిలోకి వెళ్ళే రోడ్డు మార్గం బుధవారం మూసి వేయడానికి ముగ్గు పోశారు. విషయం తెలుసుకున్న రైతులు మ పట్ట భూమిలోకి వెళ్ళే దారిని మూసి వేయొద్దు అని ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్నారు.అనంతరం రోడ్డుపై బయటించిన రైతులు మొదట మాకు పరిష్కారం చేసిన తర్వాత ఈ గేటు కానీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారి లక్ష్మణ్ వివరణ కోరగా ఎక్కడైనా వ్యవసాయ పొలాలకు గ్రామ నక్ష ఉంటుంది లేదా ఎదో ఒక్క రోడ్డు మార్గం ఉంటుందని అన్నారు.కానీ ఇక్కడ మ మ్యాప్ లో ఎక్కడ ఫారెస్ట్ మధ్యలో నుండి రోడ్డు మార్గం మాత్రం లేదు అని అన్నారు.పక్కనే ఉన్న సర్వే నంబర్ 126 పట్టాధరుడు హైదరాబాద్ లో ఉన్న అరణ్య భవన్ లో నా పొలం వద్దకు వెళ్లడానికి రోడ్డు మార్గం కావాలని అర్జీ పెట్టుకున్నాడు అనే విషయం గుర్తు చేయడం జరిగింది.మీరు అందరూ కూడా అరణ్య భవన్ కి వెళ్లి వ్యవసాయ పొలం వద్దకు వెళ్ల డానికి రోడ్డు కావాలని అర్జీ పెట్టుకోండి అని రైతులకు సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టాలని తమకి లేదని అటవీ భూములను కాపాడే బాధ్యత నిర్వహిస్తున్నాం అన్నారు.

# సినిమా జీవితాన్ని ప్రతిబింబిస్తుంది

- ఉన్నత విద్యామండలి చైర్మన్
- ప్రో.ఆర్.లింబాద్రి
- తెలుగు సినిమా ఎంతో అభివృద్ధి చెందినది.
- మామిడి హరికృష్ణ.
- ఘనంగా ఓయూలో ప్రారంభమైన జన్న్ - ఎ- సైన్మా

సికింద్రాబాద్, విశాలభారతి: జీవితాన్ని సినిమా ఎంతో ప్రతిభింభీంబిప చేస్తూందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి మండలి చైర్మన్ ప్రో.ఆర్.లింబాద్రి అన్నారు.బుధవారం ఓయూ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో రెండు రోజుల సినిమాల పండుగ జష్న్ ఎ సైన్మా బుధవారం ఠాగూర్ ఆడిటోరియంలో ఉత్సాహంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రేక్షకులపై ముఖ్యంగా యువతపై సినిమాల ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. సాంకేతికత వల్ల యువ చిత్ర నిర్మాతలు ఇటీవలి చిత్రాలలో చాలా సృజనాత్మకమైన మార్గాల్లో తాజా కథలను బయటకు తీసుకొచ్చారని, పండుగ గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.



పలువురు సినీ నటులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కు సీఎం గా అయినట్లు గుర్తు చేశారు.ఎన్ని పుస్తకాలు రాసిన చదివిన అర్దం కానీ కొన్ని విషయాలు మూడు గంటల సినిమా తో అర్థం చేసుకోవచ్చు అన్నారు. సమాజము లో టెంపర్ సంసృతి, సంప్రదాయలు ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితి,కట్టు, బోట్టు, వేషధారణ, ఇవ్వన్ని ఒక సినీమా ప్రతిభింభం చేస్తున్నట్లు చెప్పారు. యూత్ విద్యార్థులను ఆకట్టుకోవడం లో సినిమా ముందు వరుసలో ఉందన్నారు.సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ సినిమా పరిణామనాన్ని వివరిస్తూ షార్ట్ ఫిల్మ్ లదే భవిష్యత్తు అని, 'సాంప్రదాయానికి విరుద్ధంగా, అడ్డంకులను ఛేదించడమే' ప్రస్తుత కాలపు స్ఫూర్తి అని అన్నారు. తెలుగు సినిమా నేడు ఎంతో అభివృద్ధి చెందిన్నట్లు చెప్పారు. సినిమా గొప్ప దానాన్ని దాని భవిష్యత్తు ను వివరించారు.ఓయూ వీసీ ప్రో. డి.రవీందర్ మాట్లాడుతూ. క్యాంపస్‌లో సినిమాలను ప్రదర్శించిన విద్యార్థి రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. "సినిమాలు ముఖ్యంగా విలువల పరంగా చాలా ప్రభావం చూపుతాయి," ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అవగాహనలో మార్పును ప్రతిబింబించేలా షార్ట్ ఫిల్మ్ లు తీయాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో విభాగం హెడ్ ప్రో.టి.సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా అయిన కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. కె.అర్జున్ రావు కుతాడి సినిమా పండుగను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విభాగం హెడ్ ప్రో. సతీష్ కుమార్ అతిథులకు స్వాగతం పలికి పండుగను ప్రారంభించారు.రెండు రోజుల పాటు, పండుగలో టీజర్ కట్ లు, షార్ట్ ఫిల్మ్ లు, ఆకస్మిక క్విజ్ మరియు ఇతర ఈవెంట్ లపై పోటీలు ఉంటాయి అని చెప్పారు. సినిమా కోసం సౌండ్ డిజైన్‌పై మాస్టర్ క్లాస్ మరియు ఫిల్మ్ మేకింగ్‌లోని ఇతర చక్కని అంశాల గురించి ఫ్యానల్ డిస్కర్షన్ లో చర్చించినారు. కార్యక్రమంలో మాజీ విభాగం, హెడ్ ,డీన్ ప్రో.స్టీవెన్ సన్, డా.రామస్వామి, డా.రామకృష్ణ, నిర్మల, మానస, రవి, అలివేలి రాజు, రాకేష్, హేమంత్, సమి, శ్యామ్, ధరణి, ఆక్షిత, మాళవిక, ప్రతుష, జాసన్, మహిత్, సాయి, జర్నలిజం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలి

**SFI జిల్లా కన్వీనర్ పట్ల మధు**

**మరిపెడ, విశాలభారతి:** సంక్షేమ హస్టల్లలో చదివే విద్యార్థుల మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలని SFI జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా SFI ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రములోని SC ,BC సంక్షేమ హస్టల్లను పరిశీలించి, అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రంలో అని నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్న విద్యార్థుల మెస్ ,కాస్మెటిక్ చార్జీలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు అని దుయ్యబట్టారు. మెస్ చార్జీలు పెంచకపోవెం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు అని అన్నారు. మరిపెడ మండలంలో హస్టల్ల పట్ల జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తనిఖిలు నిర్వహించడం లేదు అన్నారు. చాలా మంది వార్డెన్లు సమయాపాలన పాటించడం లేదు అని అన్నారు. తక్షణమే సంక్షేమ హస్టలలో తనిఖీలు నిర్వహించి,సమయాపాలన అటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వినయ్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం

- స్ట్రాంగ్ రూమ్ లో సిజింగ్ నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు




**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్ట్ లలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎఫ్. ఎస్. టి, అలాగే ఎస్ ఎస్ టి, పోలీస్, ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని వెల్లడించారు. తనిఖిలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర సామగ్రి ని కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచి తదుపరి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర వస్తులకు తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. బుధవారం వరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ.85.18 లక్షల రూపాయలు, 4437 లీటర్ల మద్యం విలువ రూ. 69 లక్షలతో పాటు బంగారం, ఇతర వస్తువుల విలువ రూ. 23.32 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని నేటి వరకు వాటి విలువ రూ. 177.62 లక్షలు ఉంటుందని, పట్టుబడిన నగదు, బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందచేస్తే పరిశీలన తదుపరి అందచేస్తామని , మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు



## మల్కాజిగిరి,కంటోన్మెంట్ స్థానాలు గెలుద్దాం అభివృద్ధికి బాటలు వేద్దాం

- కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం.
- శ్రీ గణేష్

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు పెంచింది.స్థానిక బాలంరాయి లో రానున్న సర్వత్రిక లోక్ సభ మరియు శాసనసభ ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటిటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపి, కంటోన్మెంట్ ఎం.ఎల్.ఏ లను గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మన కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. నియోజకవర్గం అభివృద్ధి నా భాద్యత అని ఈ సందర్భంగా శ్రీ గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా



కాంగ్రెస్ నాయకురాలు స్వరూపమ్మ, యాదమ్మ, కనకమ్మా, శైలజ, స్వర్ణలత, సంధ్య, మహిళా నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్.. రూ . 50 వేలకు మాత్రమే అనుమతి

**ఎస్సై ఈటే సైదులు**

**గరిడేపల్లి, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో 50 వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్ళేందుకు అనుమతి ఉంటుందని గరిడేపల్లి ఎస్సై ఈటే సైదులు అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీల జమ చేస్తారని తెలిపారు పది లక్షలకు పైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతున్నదని తెలిపారు. అత్యవసరంగా తీసుకొని వెళ్లే డబ్బులకు అధికారులకు ఆధారాలుగా నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం, లేదా ఏటీఎం సిటీ, వస్తువులు ధాన్యం విక్రయ నగదు



అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం సేవల నగదు అయితే లావాదేవీలు వివరాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పిలు ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని తెలిపినారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య




**పాలకీడు, విశాలభారతి:** మండలం కేంద్రంలోని రావిపహాడ్ గ్రామ శివారు లోని ఫారెస్ట్ లో చెట్టుకు ఉరి వేసుకొని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు.పాలకీడు ఎస్సై లక్ష్మి నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రంలోని లో తెహార్ జిల్లా తోట గ్రామానికి చెందిన శితాన్ భూయాన్ (23) అనే యువకుడు డిడిసియల్ ఏజెన్సీ లో గత కొంత కాలంగా పని చేస్తున్నారు. ఇటీవల ఆ ఏజెన్సీ వారు డెక్కన్ పరిశ్రమలో కాంట్రాక్టు తీసుకోని కార్మికులను పంపిస్తున్నారు. అందులో భాగంగా సితాన్ భూయాన్ తన సోదరుడు రాజ్ దీప్ కుమార్ బామ్మర్ధి నమ్మి భూయాన్ తో కలిసి వచ్చి డెక్కన్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సితాన్ భూయాన్కు ఇటీవల పెళ్లి కుదిరింది. పెళ్లి తనకి ఇష్టం లేదని మంగళవారం తన సోదరుడు కి, బామ్మర్ధికి వివరించాడని పెళ్లి ఇష్టం లేకనే కుటుంబ సభ్యులకు చెప్పలేక మంగళవారం సాయంత్రం బయటకు వెళ్లాడని అతని కోసం అతని సోదరుడు బామ్మర్ధి వెతికిన కనిపించలేదు. బుధవారం తెల్లవారు జామున చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బామ్మర్ధి సోదరుడు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం హుజుర్నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు. ఫారెస్ట్ లో చెట్టుకు ఉరి వేసుకొని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పాలకీడు ఎస్సై లక్ష్మి నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రంలోని లో తెహార్ జిల్లా తోట గ్రామానికి చెందిన శితాన్ భూయాన్ (23) అనే యువకుడు డిడిసియల్ ఏజెన్సీలో గత కొంత కాలంగా పని చేస్తున్నారు. ఇటీవల ఆ ఏజెన్సీ వారు డెక్కన్ పరిశ్రమలో కాంట్రాక్టు తీసుకోని కార్మికులను పంపిస్తున్నారు. అందులో భాగంగా సితాన్ భూయాన్ తన సోదరుడు రాజ్ దీప్ కుమార్ బామ్మర్ధి నమ్మి భూయాన్ తో కలిసి వచ్చి డెక్కన్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సితాన్ భూయాన్కు ఇటీవల పెళ్లి కుదిరింది. పెళ్లి తనకి ఇష్టం లేదని మంగళవారం తన సోదరుడుకి, బామ్మర్ధికి వివరించాడని పెళ్లి ఇష్టం లేకనే కుటుంబ సభ్యులకు చెప్పలేక మంగళవారం సాయంత్రం బయటకు వెళ్లాడని అతని కోసం అతని సోదరుడు బామ్మర్ధి వెతికిన కనిపించలేదు. బుధవారం తెల్లవారు జామున చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు బామ్మర్ధి సోదరుడు తెలిపారు.



## చెంగిచెర్ల బాధితులను పరామర్శించిన బండి సంజయ్.

**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచర్ల పిట్టల బస్తిలో హిందువులపై ఓ వర్గం చేసిన దాడి అమానుషమని బండి సంజయ్ కుమార్ అన్నారు. బాదితులను పరామర్శించడానికి చెంగిచర్లకు చేరుకున్న సంజయ్ కుమార్‌ని పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సమయం పాలీసులకు కార్యకర్తల మధ్య తోపులాట జరుగగా వాతావరణం ఉద్రిక్తంగా మారింది. దీంతో బీజేపీ నేతలు బారికేడ్లను తోసుకుని వెళ్లారు. బాధితుల వద్దకు బండి సంజయ్ నాయకులు కార్యకర్తలు చేరుకుని బాదితులను పరామర్శించి వారి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హోలీ వేడుకలు జరుపుకుంటున్న స్థానికులపై ఓ వర్గం దాడి చేసి గాయపరిస్తే వారిపై కాకుండా గాయపడిన హిందువుల పైన లో అందులోను మహిళలపై కేసులు పెట్టి వారిని పోలీసులు బలవంతంగా పాశవికంగా దూషిస్తూ స్టేషన్‌కు తరలిస్తారా.?. అని ప్రశ్నించారు. ఆ మహిళలో ఓ బాలింత కూడా ఉన్న పోలీసులకు కనికరం రాలేదా?.. పాలు లేక బిడ్డ తల్లడిల్లుతుంటె మీకు కనిపించడం లేదా?.. తప్పుడు కేసులు పెట్టి అమాయకులను జైలు పాలు చేస్తారా?.. వారిని వెంటనే బేషరతుగా విడుదల చేసి, కారణమయిన సీఐ, ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఎవరు అరికట్టడం లేదని హిందువులపై ఓ వర్గం దాడి హేయమైన చర్య అని.. హిందువులను కాపాడేది బీజేపీ మాత్రమే అని ప్రజలు ఒకసారి గమనించాలి ఇలాంటి సంఘటనలో కాంగ్రెస్ పార్టీ కానీ, బీఆర్ఎస్ పార్టీ కానీ ఎవరు రారని అన్నారు. దాడి చేసి నాలుగు రోజులు గడుస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. పోలీసు పక్షపాతంగా వ్యవహరించడం మంచిది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి పిట్టల బస్తీ వాసులకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించి, వారికి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు."



## సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం

**బండి రమేష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 29న కూకట్పల్లి ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరగనున్న పార్టీ సమావేశం సందర్భంగా మంగళవారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో రమేష్ ఆధ్వర్యంలో పార్టీ సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్ష వహించిన బండి రమేష్ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా ఉండటమే పెద్ద పదవి అని ఇలాంటి పార్టీ గెలుపు కోసం పనిచేయడం ప్రతి కార్యకర్త ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి బ్రహ్మాండమైన ఆదరణ లభిస్తొందన్నారు. గతంలో పార్టీలో కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరిగిన ప్రస్తుతం సీనియర్లు, జూనియర్లు అందర్నీ కలుపుకుంటూ సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు పనిచేసే వారికి పార్టీలో ప్రభుత్వంలో ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు పార్టీకి చెందిన అన్ని కమిటీల్లోను స్థానికులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమైతేనే లీడర్ గా ఎదగగలుగుతారనీ రమేష్ గారు కార్యకర్తలకు సూచించారు శుక్రవారం జరిగే కార్యకర్తల సమావేశం విజయవంతం చేసేందుకు గట్టిగా కృషి చేయాలి అన్నారు నియోజకవర్గంలో ఇంటి పెద్దగా అందర్నీ సమన్వయం చేస్తూ ఇటు పార్టీ కార్యక్రమాలు అటు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాను అన్నారు కూకట్పల్లి పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవన్నారు, పార్టీ రహితంగా నియోజకవర్గ అభివృద్ధికి సి ఎం రేవంత్ రెడ్డి రూ . 10 కోట్లు కేటాయించారన్నారు. అధిష్టానంతో పోరాడి జనాభా ప్రాతిపదికన మరిన్ని నిధులు సాధిస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి ,9 డివిజన్ అధ్యక్షులు, మహిళా, నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరి వివిధ హోదాలో ఉన్న ముఖ్యమైన నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





## మండే ఎండల్లో ఉపాధి హామీ కూలీల వెతలు

**నూతనకల్, విశాలభారతి:** గ్రామీణ ప్రాంతంలో కూలీలకు ఉపాధి కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది. అందులో భాగంగానే ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలను కలిపిస్తుంది .ఈ పథకంలో పనిచేసే కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని నిర్దేశించినప్పటికీని ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. గతంలో కూలీలు ఉపయోగించే గడ్డపార ,పారా, తట్ట, గొడ్డలికి డబ్బులు చెల్లించేవారు. ప్రస్తుతం ఆ చెల్లింపులు నిలిపివేయడంతో కూలీలు పనిముట్లు తేవాలంటే వెనకాడుతున్న పరిస్థితి నెలకొన్నది. గతంలో పని ప్రదేశాలలో కూలీలకు ఎండ తగలకుండా టర్పాలిన్ పట్టాలు అందించేవారు. అంతేకాకుండా పని ప్రదేశంలో గాయపడిన కూలికి ప్రథమ చికిత్స చేయడం కోసం ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండేవి కానీ ఇప్పుడు అవి ఏవి అనిపించడం లేదు. కనీసం మంచినీటి వసతులు కూడా లేకపోవడంతో ఇంటి దగ్గర నుండి సీసాలలో మంచినీరు నింపుకొని వస్తున్న దుస్థితి నెలకొన్నది. గతంలో ప్రతి 20 మంది ఒక గుంపుగా ఏర్పడి అందులో ఒకరు మంచినీళ్లు అందించే వారు. వారికి మంచినీరు అందించినందుకు గాను ప్రత్యేకంగా చెల్లింపులు ఉండేవి కానీ ఇప్పుడు అవి ఏమీ లేవు. గతంలో ఈ సదుపాయాల కోసం అందించిన రుసుము ఇప్పుడు ఏమైంది అని పలువురు కూలీలు ప్రశ్నిస్తున్నారు. ఎండాకాలంలో బానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. ప్రస్తుతం గ్రామాలలో కాలువల పుడకతీయుట కంపచెట్లతో లగింపు పనులు చేస్తున్నారు. 9 గంటలకే సూర్యుడు తన ప్రతాపం చూపించడం మొదలు పెడుతున్నాడు . ఎండ తీవ్రంగా ఉండడంతో కూలీలు ఉదయం పూటవెళ్లి పనులు చేస్తున్నారు. ఈ సంధర్భంగా స్థానికుడు మాట్లాడుతూ.. గతంలో ప్రతి 20 మంది ఒక గుంపుగా ఏర్పడి అందులో ఒకరు నీరు అద్ధించేవారని ప్రత్యేకంగా చెల్లింపులు ఉండేవి ఇప్పుడు లేకపోవడంతో ఇంటి దగ్గర నుంచి నీరు తెచ్చుకుంటున్నాము.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
7
గురువారం,
28.03.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# 'గేమ్ ఛేంజర్' నుంచి 'జరగండి' లిరికల్ సాంగ్

జరగండి జరగండి జాబిలమ్మ జాకెట్టెసుకొచ్చెనండి... జరగండి జరగండి ... పారడైసు పావడేసుకొచ్చెనండి.. అంటూ మనసుకు నచ్చిన కథానాయిక కియారా అద్వానీని చూసి హీరో రామ్ చరణ్ పాట పాడితే వినటానికి మనసుకి ఉత్సాహంగా ఉంటుంది. మరి దాన్ని సిల్వర్ స్క్రీన్‌పై శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ తెరకెక్కిస్తే చూడటానికి రెండు కళ్లు చాలవనేంత గొప్పగా ఉంటుందనటంలో సందేహం లేదు. రామ్ చరణ్, కియారా ఆటా పాట, తమన్ సంగీతం, శంకర్ మేకింగ్ స్టైల్లో వావ్ అనేలా తెరకెక్కిన ఈ పాటను చూడాలంటే 'గేమ్ ఛేంజర్' సినిమా వచ్చేవరకు ఆగాల్సిందేనంటున్నారు నిర్మాతలు దిల్ రాజు, శిరీష్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్ అసోసియేషన్‌లో ఈ సినిమాను దిల్ రాజు, శిరీష్ భారీ బడ్జెట్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా 'గేమ్ ఛేంజర్' సినిమా నుంచి 'జరగండి' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. 150 పైన థియేటర్స్‌లో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శించటం విశేషం. మ్యూజిక్ సెన్సేషనల్ ఎస్.ఎస్. తమన్ సంగీత సారథ్యంలోని ఈ పాటను అనంత శ్రీరామ్ రాయగా దలేర్ మెహందీ, సునిధీ చౌహాన్ పాడారు. 'జరగండి' పాట విషయానికి వస్తే.. రామ్ చరణ్, కియార అద్వానీ జంట స్క్రీన్‌పై చూడ ముచ్చటగా ఉంది. ఇక డైరెక్టర్ శంకర్ మేకింగ్‌లో తనదైన భారీతనాన్ని చూపించబోతున్నారని పాటలోని కొన్ని సన్నివేశాలను చూస్తుంటేనే అర్థమవుతుంది. పాటే ఈ రేంజ్‌లో ఉంటే శంకర్.. 'గేమ్ ఛేంజర్' సినిమాను ఏ రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

# లక్నోలో 'మిస్టర్ బచ్చన్' యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్



మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'మిస్టర్ బచ్చన్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ లక్నోలో ప్రారంభమైయింది. ఈ కీలక షెడ్యూల్ లో చిత్ర యూనిట్ పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరించనుంది. ఈ యాక్షన్ బ్లాక్స్ సినిమాలో హైలెట్ గా ఉండబోతున్నాయి. రవితేజ, హరీష్ శంకర్ లది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. 'నామ్ తో సునా హోగా' ట్యాగ్‌లైన్ రూపొందుతున్న 'మిస్టర్ బచ్చన్' లో రవితేజను మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్తగా ప్రజెంట్ చేస్తున్నారు హరీష్ శంకర్. ఈ చిత్రంలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టిసిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి.

# మాచో స్టార్ గోపీచంద్, శ్రీను వైట్ల క్రేజీ ప్రాజెక్ట్



మాచో స్టార్ గోపీచంద్, శ్రీను వైట్ల, వేణు దోనేపూడి, TG విశ్వ ప్రసాద్, చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ #Gopichand32 కొత్త షెడ్యూల్ మార్చి 27 నుండి ప్రారంభం. మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ #గోపీచంద్32 ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి యొక్క తొలి ప్రొడక్షన్ వెంచర్. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ , సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమా కోసం చిత్రాలయం స్టూడియోస్‌తో కలిసి పని చేస్తుంది. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా చేరారు. ఈ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ రేపు (మార్చి 27న) ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో, ప్రధాన తారాగణంతో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ ''పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లాంటి పెద్ద బ్యానర్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. విశ్వప్రసాద్ గారికి ధన్యవాదాలు. సినిమా చాలా అద్భుతంగా వస్తోంది. 27 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఈ సినిమాకి ఒక యూనిక్ పాయింట్ వుంది. ఈ సినిమాతో శ్రీను వైట్ల స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. గోపీచంద్, శ్రీనువైట్ల కాంబోనే సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది'' అన్నారు.

# దేవర సినిమాపైనే జాన్వీ ఆశలు

కొరటాల అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్ గా వరుస సినిమాలను టాలీవుడ్ లో చేసేందుకు రెడీ అవుతుంది. ఇప్పటికే ఎన్టీఆర్ తో దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా పై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది n మరో వైపు రామ్ చరణ్ కు జోడీగా బుచ్చిబాబు దర్శకత్వంలో జాన్వీ కపూర్ సినిమా చేస్తుంది. ఇటీవలే ఆ సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. అందులో జాన్వీ పాల్గొనడం జరిగింది. తెలుగు లో రెండు సినిమాల్లో నటించడంతో పాటు మరో స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే దేవర సినిమా షూటింగ్ లో పాల్గొన్న జాన్వీ కపూర్ మళ్లీ ఎప్పుడెప్పుడు ఎన్టీఆర్ తో కలిసి సెట్స్ లో అడుగు పెడతామా అంటూ ఎదురు చూస్తున్నట్లు పేర్కొంది. దేవరలో మళ్లీ తంగ పాత్ర చిత్రీకరణ కోసం ఇక ఏమాత్రం వేచి ఉండలేక పోతున్నాను అంటూ తన ఇన్ స్టాలో పేర్కొంది. ఎన్టీఆర్ తో కలిసి జాన్వీ కపూర్ చేస్తున్న దేవర సినిమా అక్టోబర్ లో విడుదల అవ్వబోతుంది. దేవర రెండు పార్ట్ లుగా రాబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ అక్టోబర్ లో విడుదల అవ్వనుండగా, రెండో పార్ట్ 2025 చివర్లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక రామ్ చరణ్ తో జాన్వీ కపూర్ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ సమ్మర్ లోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రెండు సినిమాల్లో కూడా జాన్వీ కపూర్ ను అందమైన పల్లెటూరు అమ్మాయిగా చూడబోతున్నాం. హిందీలో ఇప్పటి వరకు దక్కని కమర్షియల్ హిట్ తెలుగు సినిమాలతో దక్కించుకుంటాను అనే నమ్మకంతో జాన్వీ కపూర్ కనిపిస్తుంది. తెలుగు లో నటిస్తూనే మరో వైపు బాలీవుడ్ సినిమాల్లో కూడా ఈ అమ్మడు నటిస్తూ ఉంది.



# మనసును కదిలించే నజీబ్ జీవిత కథతో తెరకెక్కిన "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం)



మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఈ సినిమాకు మూలమైన నజీబ్ గురించి ప్రచార కార్యక్రమాల్లో మూవీ టీమ్ చెబుతున్న విషయాలు ప్రేక్షకుల మనసులను కదలిస్తున్నాయి. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి అరబ్ దేశాలకు వలస వెళ్లాడు నజీబ్ అనే అమాయక యువకుడు. ఎంతోమంది యువకుల్లాగే అతనూ గల్ఫ్ ఉద్యోగాల పేరుతో మోసపోతాడు. రెండేళ్లు ఏడారిలో ప్రయాణిస్తూ అనేక కష్టాలు పడతాడు. 700 గొర్రెలను కాపాడుకుంటూ అతని ఎడారి ప్రయాణం ఎంతో శ్రమతో సాగుతుంది. నజీబ్ కు ఉన్న ఒకే జత బట్టలతో స్నానం చేసి దుస్తులు మార్చుకునేందుకు కూడా వీలుండదు. తినేందుకు సరైన ఆహారం దొరక్క విపరీతమైన ఎడారి వాతావరణంలో నజీబ్ ఊహాతీతమైన కష్టాలు ఎదుర్కొంటాడు. ఒక దశలో నజీబ్ కు మనిషి మీద మానవత్వం మీద నమ్మకం పోతుంది. తాను కాపాడుకుంటున్న గొర్రెల్లో తానూ ఒక గొర్రెగానే భావించుకుంటాడు. 8 నెలల ప్రెగ్నెంట్ భార్యను వదిలి విదేశీ ఉద్యోగానికి బయలు దేరిన నజీబ్ కు ఇప్పుడు తనకు పుట్టిన బిడ్డ ఎలా ఉందో తెలియదు. వారి జ్ఞాపకాలతో ఊరట చెందుతుంటాడు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రయత్నిస్తాడు. కొన్నేళ్ల తర్వాత చివరకు తన కుటుంబానికి చేరువవుతాడు. నజీబ్ సాగించిన ఈ సాహసోపేత ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తికరంగా నిలుస్తోంది. నజీబ్ జీవితంలోని ఈ భావోద్వేగాలన్నీ "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమాలో అత్యంత సహజంగా చిత్రీకరించారు.

# కలియుగం పట్టణంలో పెద్ద విజయాన్ని సాధించాలి

...ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో సుమన్



నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో'. కొత్త కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి. మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న రాబోతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు హీరో సుమన్, నిర్మాత ఏ.ఎం.రత్నం వంటి వారు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్‌లో.. నిర్మాత డా.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. 'నేను విద్యా వేత్తగా ఇంజనీరింగ్ కాలేజీలను నిర్వహిస్తున్నాను. పిల్లల్లో ఉన్న ప్యాషన్‌కు ఓ ప్లాట్ ఫాం కల్పించాలనే ఉద్దేశంతోనే నాని మూవీ వర్క్స్‌ను స్థాపించాను. నేను ఉన్న, పెరిగిన ఊరుని తెరపై చూపించాలనే కోరిక ఉండేది. రమాకాంత్ రెడ్డి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అయితే బడ్జెట్ మాత్రం ఎక్కువ అవుతుందని డైరెక్టర్ చెప్పారు. అయినా పర్లేదని ముందుకు వచ్చాం. సినిమాలు వద్దు అన్నవాళ్లు కూడా మా టీజర్, ట్రైలర్ చూసి ఆశ్చర్యపోయారు. ఈ మూవీ తరువాత రమాకాంత్‌కు, అలాంటి కొత్త వాళ్లకి చాలా మంది నిర్మాతలు అవకాశం ఇస్తారు. విశ్వ కార్తికేయ ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటాడు. ఆయుషి పటేల్‌కు ఇది మొదటి సినిమా. చూడగానే ఈ పాత్రకు సెట్ అవుతుందని చెప్పాను. కలియుగం పట్టణంలో సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. మార్చి 29న మా చిత్రాన్ని థియేటర్లో అందరూ చూడండి' అని అన్నారు. సుమన్ మాట్లాడుతూ.. 'విశ్వ కార్తికేయ తండ్రి రామానుజంతో నాకు ఎన్నో ఏళ్ల నుంచి బంధం ఉంది. విశ్వని చిన్నతనం నుంచీ చూస్తున్నాను. విశ్వను ఎంతో చక్కగా పెంచారు. అతను చాలా మంచి వాడు. పెద్దలంటే చాలా గౌరవం. విశ్వ కార్తికేయకు ఈ సినిమాతో చాలా మంచి పేరు రావాలి. నటనలో అతను ఎంతో శిక్షణ తీసుకున్నాడు. నిర్మాత ఓబుల్ రెడ్డి ఈ సినిమాను తన ఊర్లో తీయడం చాలా గొప్ప విషయం. కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అన్నీ రమాకాంత్ చేశారు. అలా చేయడం మామూలు విషయం కాదు. మాటలు, పాటలు అన్నీ బాగున్నాయి. చంద్రబోస్ వంటి వారు ఈ సినిమాకు పాటలు రాయడం గొప్ప విషయం. టీజర్, ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 29న ఈ చిత్రం రాబోతోంది. అందరూ సినిమాను చూసి ఆశీర్వదించండి' అని అన్నారు. డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కలియుగం పట్టణంలో అజయ్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. దేవీ ప్రసాద్ వంటి సీనియర్లను డైరెక్ట్ చేయడం ఆనందంగా ఉంది. నరేన్ రామ చక్కగా నటించాడు. నిర్మాత మహేష్ నాకు ఫ్యామిలీ ఫ్రెండ్. మరో నిర్మాత రమేష్ గారు చాలా కాలిక్యులేటెడ్‌గా ఉంటారు. ఓబుల్ రెడ్డి గారు నాకు సోదర సమానులు. ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ వంటి వారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయుషి పటేల్ ఎంతో బాగా నటించారు. విశ్వ కార్తికేయ అద్భుతంగా యాక్ట్ చేశాడు. సినిమాలో నటించిన వారందరికీ థాంక్స్. మార్చి 29న మా చిత్రం రాబోతోంది. అందరూ థియటర్లో వీక్షించండి' అని అన్నారు. విశ్వ కార్తికేయ మాట్లాడుతూ.. 'మా ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన సుమన్ గారికి, ఏ.ఎం.రత్నం గారికి, రాజా గారికి థాంక్స్. కలియుగం పట్టణంలో యూనిక్ థ్రిల్లర్ మూవీ. మదర్ సెంటిమెంట్, థ్రిల్లర్‌ను కలిపి చేసిన ఓ డిఫరెంట్ సినిమా. ప్రతీ ఒక్క పాత్ర, ఎమోషన్‌కు డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. మార్చి 29న మా సినిమా రాబోతోంది. మా నిర్మాతల సహకారం వల్లే సినిమా బాగా వచ్చింది. రమాకాంత్ గారు ఈ స్టోరీని నాకు మూడు గంటలు వినిపించారు. అద్భుతంగా కథను నెరేట్ చేశారు. నన్ను నమ్మి ఇంత భారీ బడ్జెట్‌తో సినిమాను తీసిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. అజయ్ మ్యూజిక్, చరణ్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. మా సినిమాకు చంద్రబోస్ గారు పాటలు రాయడం పెద్ద అస్సెట్. ఆయుషి పటేల్ చక్కగా నటించారు. మేం ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. మార్చి 29న మా సినిమా రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.

# మోక్టైల్ 2 నుంచి సాంగ్ రిలీజ్



కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరో డార్లింగ్ కృష్ణ నటించిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి ఎవరితో పయనం సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా నకుల్ అభయాన్కర్ మంచి మ్యూజిక్ అందించాడు. ఎవరితో పయనం అంటూ సాగే ఈ పాటకి గురు చరణ్ లిరిక్స్ అందించగా యోగి సురేష్ అద్భుతంగా పాడారు. డార్లింగ్ కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాలతో బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అదేవిధంగా తను నిర్మాతగా, దర్శకుడుగా వ్యవహరిస్తూ హీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడ లో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలు గా నిలిచాయి. ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకం పై ఎం వి ఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి.ఆర్ కృష్ణ గారు మాట్లాడుతూ :
కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాని వేసవి సెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్ బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటించాడు. అతను దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కి సంబంధించిన పాటను నేడు విడుదల చేసాం. ఈ సినిమాకి సంబంధించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ ఆక్టివిటీస్ తో గ్రాండ్ గా మీ ముందుకు వస్తాం. మంచి సినిమాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఈ సినిమా కూడా అలాగే కంటెంట్ ఉన్న ఒక మంచి సినిమా. కథలో శివరాజ్ కుమార్ గారి వేద సినిమాకి తెలుగు ప్రేక్షకులు హిట్ చేసి చాలా సపోర్ట్ చేశారు. ఇప్పుడు మళ్ళీ ఇ లవ్ మోక్టైల్ 2 సినిమాతో మీ ముందుకు రాబోతున్నాం. ఈ సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.